# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 178 | వరంగల్ | శుక్రవారం, 03 ఏప్రిల్ 2026 | పేజీలు : 02





## అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే వీరికి కూడా జీతాలు అందనున్నాయి. ఈ మేరకు అన్ని శాఖలకు సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిసింది. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సేవలు అందించే ఏజెన్సీలకు వారం రోజుల ముందే బిల్లులు చెల్లించాలని ఆదేశించినట్లు సమాచారం. గతంలో సీఎం రేవంత్ ఈ మేరకు ఈ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విధానం వల్ల దాదాపు 5 లక్షల మంది ప్రయోజనం పొందనున్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం లోని రాజీవ్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి సందర్బంగా బీసి సంక్షేమ సంఘం నియోజకవర్గం ఇంచార్జ్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పులి గణేష్ గౌడ్, గిరగాని కుమారస్వామి గౌడ్,పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయనాగన్న గౌడ్ లు మంగళవారం గౌడ సంఘం నాయకులతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహనికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మూల వెంకన్న గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ట్రస్ట్ చైర్మన్, పోషాల వెంకన్న గౌడ్ మల్లంపల్లి సర్పంచ్, సంఘీ వెంకన్న యాదవ్ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు, జలగం కుమార్ ఎస్సీ విభాగం జిల్లా నాయకులు, చిట్యాల సోమన్న, ముసుకు సుధాకర్ అయ్యంగార్ పల్లి సర్పంచ్, బొమ్మగాని భాస్కర్, కమ్మగాని మహేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గిలకత్తుల శంకరయ్య, సుధాకర్, కార్పోతుల వెంకటయ్య, దాసరి యాకయ్య, గాదేపాక ఎల్లయ్య, గాయాల సాలయ్య, గోగుల సంపత్, గణపురం ఎల్లయ్య తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.





## సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**పాలకుర్తి వాణి, జనగామ :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని తరిగొప్పుల మండలంలోని తరిగొప్పుల గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. తహసీల్దార్ మోసిన్, మండల ప్రత్యేక అధికారి రాణా ప్రతాప్, గ్రామ సర్పంచ్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సబ్ జూనియర్ క్రీడా పోటీలకు ఎంపిక



**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** ఈ నెల 3 నుండి 6వ తేదీ వరకు మహా రాష్ట్రలోని పూణెలో 35వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ క్రీడా పోటీలు నిర్వహించ నున్నారు. తెలంగాణ కబడ్డీ జట్టుకు ZPHS THORRUR (J) పాఠశాల విద్యార్థిని పశులాది నవ్య, ZPHS చెన్నూరు పాఠశాల విద్యార్థిని అంజలి ఎపికైనారు. జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మేన్ చిట్ల ఉపేందర్ రెడ్డి, గౌరవ సలహాదారుడు, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్పర్సన్ గంటా రవీందర్, MEO పోతుగంటి నర్సయ్య, డా. కన్నన్ మాచర్ల బిక్షపతి, లీగల్ అడ్వైసర్ కొయ్యడ మల్లేశ్, అధ్యక్షులు గార్ల మల్లికార్జున్, సెక్రెటరీ మారపాక రాజయ్య, ఉపాధ్యాక్షులు కూటికంటి శ్రీనివాస్, పాలకుర్తి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు, యువ చైతన్య క్రీడా మండలి అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు, ఇరు గ్రామాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లలో ఘనపూర్ మొదటి స్థానంలో నిలవాలి



**పాలకుర్తి వాణి, జనగామ :** మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఏప్రిల్, మేలో వర్కింగ్ సీజన్ లోనే మొదటి విడత ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి సంబంధించి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. సమీక్ష సమావేశంలో గృహ నిర్మాణ పీడీ మాత్రు నాయక్, ఆయా మండలాల ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ జిమ్ సెంటర్ ను సందర్శించిన సీపీ

**హనుమకొండ, పాలకుర్తి వాణి:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ జిమ్ సెంటర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిమ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వ్యాయమ సామగ్రిని పరిశీలించారు. అలాగే పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకై ఏర్పాటు చేయాల్సిన జిమ్ సామగ్రిపై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో చర్చించారు. పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీతో పాటు ఏసీపీ, ఆర్ఐలు వున్నారు.

# సైబర్ మోసాలపై ప్రజల్లో పోలీసుల అవగాహన



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** సైబర్ జాగ్రుకత దివస్ (Cyber Jugurtha Diwas) సందర్భంగా, డైరెక్టర్, TGCSB గారి ఆదేశాల మేరకు, CCPS వరంగల్ సిబ్బంది పలు ప్రదేశాలలో సైబర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులకు అవగాహన కల్పించి మోసాల నుండి రక్షించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు విస్తృత స్థాయిలో ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాలు #OnlineButUnafraid అనే ట్యాగ్‌లైన్‌తో సురక్షితమైన, నమ్మకమైన మరియు భయంలేని డిజిటల్ వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రస్తుత కాలంలో విస్తృతంగా జరుగుతున్న సైబర్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా గుర్తించాలి, ఎలా నివారించాలి అనే అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మోసాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

# ప్రజా సేవలో నిబద్ధత, పారదర్శకతకు ప్రాధాన్యం

## ట్రైనీ గ్రూప్-1 అధికారులతో కలెక్టర్ సమావేశం



**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రజా సేవలో నిబద్ధత, పారదర్శకతే ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ట్రైనీ గ్రూప్ 1 అధికారులతో సమావేశమయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ట్రైనీ అధికారులు అందరూ తమ విధుల్లో నిబద్ధతతో పని చేయాలని సూచించారు. సమావేశంలో ముఖ్యంగా ట్రైనీ అధికారులు నేర్చుకున్న పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో డీఆర్డీఓ వసంత, అడిషనల్ డీఆర్డీఓ నూరుద్దీన్, డీపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

WANTED
విలేకరులు కావలెను
పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..
9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341